


# ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన

**• ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు • అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

దుండిగల్,అక్టోబర్ 7 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. శనివారం వివిధ ప్రాంతాల ప్రజలు శంభీపూర్‌లో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సమస్యలను విన్న ప్రభుత్వ విప్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

*కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన సుల్తానా బేగం, పి.మహేశ్, పూజిత అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్సీకి విన్నవించారు. స్పందించిన ఆయన సీఎం సహాయనిధికింద సుల్తానాబేగంకు రూ.1 లక్ష, మహేశ్‌కు రూ. 7 లక్షలు, పూజితకు రూ.2.5 లక్షల ఎల్‌ఓసీ పత్రాలను మంజూరి చేయించి శనివారం అందజేశారు.


శంభీపూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు ఎల్‌ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

*దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ రింగ్‌రోడ్ ఎంట్రీ, ఎగ్జిట్ ప్రారంభత్సోవ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరిశీలించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ


క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

దుండిగల్, అక్టోబర్ 7 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణతో కలిసి స్థానిక మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి శనివారం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను క్రీడాకారులకు అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 33 డివిజన్లకు కిట్లు అందించామని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, సుబ్బారావు, శ్రీరాములు, సురేశ్‌రెడ్డి, రవికిరణ్, రాజేశ్వరీ, వీరేందర్‌రెడ్డి, ఎం.సుజాత, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, అక్టోబర్ 7 : నియోకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం తన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజలు తమ సమస్యలను కౌన్సిలర్‌కు విన్నవించారు. సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


భౌరంపేట్ చెరువులో చేపపిల్లలను విడుదల చేస్తున్న జిల్లా మత్సశాఖ అధికారి బి.పూర్ణిమ, తదితరులు

దుండిగల్,అక్టోబర్7 : ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్సశాఖ అధికారి బి.పూర్ణిమ అన్నారు. శనివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 100 శాతం సబ్సీడీపై అందించిన 1.30 లక్షల చేపపిల్లలను ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళీయాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మన్నె రాజు, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, భౌరంపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె బాలరాజ్, భాగయ్య, భిక్షపతి, మల్లేశ్, గణేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం..



నిజాంపేట్‌లో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణ. తదితరులు

దుండిగల్,అక్టోబర్7 : భవిష్యత్‌తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించాలని నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నిజాంపేట్‌లోని 14వ డివిజన్‌లోని విజ్ఞాన్ విద్యాలయ స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, స్కూల్ వైస్ చైర్మన్ రాణిరుద్రమదేవి,కార్పొరేటర్ రాజేశ్వరీ వెంగయ్యచౌదరి,ప్రిన్సిపాల్ పద్మజ, శ్రీనివాస్, పార్టీ నేతలు వెంకయ్య, దత్తు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ విధులు నిర్వహించిన జీడిమెట్ల సీఐ

జీడిమెట్ల, అక్టోబర్ 7 : షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ చౌరస్తాలో శనివారం ఉదయం గంటపాటు ట్రాఫిక్ జామ్ అయింది. అటుగా వెళ్తున్న జీడిమెట్ల ఠాణా సివిల్ సీఐ ఎం.పవన్ ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.










